
PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 113 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 20 ఏప్రిల్ 2026

### తొర్రూరు పట్టణంలో ఘనంగా శ్రీ రుద్రయాగం చండియాగం




### కుటుంబానికి తోడుగా నిలిచిన బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్





## జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జలధార-హారతి కార్యక్రమంపై చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ జరిపారు. క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులను సిఎంకు అధికారులు వివరించారు. 'జలధార' కు అన్నమయ్య కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించారు. జలధార కింద అన్ని ఆలయాల మిగతా2లో...

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..



**హైదరాబాద్,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**యావత్ తెలంగాణ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్ధమైంది. కాంగ్రెస్‌ను వీడి కారెక్కుతున్న సీనియర్ నేత జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించే ఘట్టానికి సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు(సోమవారం) సాయంత్రం 4:45 గంటలకు ఎర్రవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో కేసీఆర్ జగిత్యాలకు బయలుదేరుతారు. జగిత్యాల కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌లో దిగి, అక్కడి నుండి నేరుగా కేసీఆర్ పార్టీ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో గులాబీ బాస్ కీలక భేటీ నిర్వహిస్తారు. పార్టీ కార్యాలయం నుంచి సాయంత్రం 6 గంటలకు మిగతా2లో...



## తుది ఒప్పందానికి బహుదూరం

### - అమెరికాతో చర్చలపై ఇరాన్

**టెహ్రాన్,19(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా, ఇరాన్ చర్చల్లో కొంత పురోగతి సాధించాయని, అయితే ఒక ఒప్పందానికి రావడానికి ఇంకా చాలా దూరం ప్రయాణిం చాల్సి ఉందని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్, ప్రధాన సంధా నకర్త మొమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ శనివారం ప్రభుత్వ టెలివి జన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా నావికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్న మిగతా2లో...

## ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

● గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై సీఎం రేవంత్‌రెడ్డి ● లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ సందర్భంగా విజ్ఞప్తి



**హైదరాబాద్,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మంత్రి అజహరుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్ పేర్లను ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కోరారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి విన్నవించారు. ప్రస్తుతం అసెంబ్లీ, మండలి.. ఏ సభలోనూ అజహరుద్దీన్ సభ్యుడిగా లేరు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వెంటనే ఆమోదించాలని సీఎం... గవర్నర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఆయన మంత్రి పదవిని చేపట్టి ఈ నెలాఖరుకు ఆర్నెల్లు పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం మంత్రి పదవి చేపట్టిన ఆరు నెలల్లోపే ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నుకోబడాలి లేదంటే నియమించబడాలి. కానీ అజహరుద్దీన్ విషయంలో ఈ రెండూ జరగలేదు. అందువల్లే సీఎం అత్యవసరంగా గవర్నర్‌తో భేటీ అయినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా2లో...



## వైఫల్యం మీదే.. దిగిపోండి

### ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం

### ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు.
మిగతా2లో...

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

### 18 మంది మృతి, ఆరుగురికి గాయాలు




## నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్



**అమరావతి,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**తాను క్రమంగా కోలుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. సర్జరీ విజయవంతమైందని, తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతోపాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ.. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై మిగతా2లో...

## ఉత్తరం, దక్షిణం పేరిట విభజించే కుట్ర

మహిళలను వంచించిన కాంగ్రెస్ కూటమి

ఈ నెల 17 మహిళల చరిత్రలో చీకటి రోజు
బిల్లు వీగిపోతే ఇండి కూటమి సంబురాలు

కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మండిపాటు






## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

### - వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

**హైదరాబాద్,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ , పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన మిగతా2లో...

## రేవంత్ మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ : హరీష్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**సిఎం రేవంత్ రెడ్డి పోవాలి.. 4 కోట్ల తెలంగాణ ప్రజలు మాజీ సిఎం కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. రేవంత్ మొనగాడు కాదు..మోసగాడని ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..క్వింటాలు మీద 7 క్వింటాళ్ల తరుగు పెట్టి గోసపెడుతున్నారని రైతులు అంటున్నారని, వడ్లు కొనడం లేదని..5 కిలోల తరుగు పెడుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో ముడుపులు కట్టడం..కుర్చీ కాపాడుకోవడం రేవంత్ రెడ్డి చేసేదని, రేవంత్ మాటలకు
మిగతా2లో...

## ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి




ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారు

కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారు

బూర్జువా పార్టీలను వదిలి జాగృతిలో చేరండి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎంఎల్ఏ రాథోడ్ బాపూరావు

# ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

కె.రామకృష్ణారావు కూడా ఇదే విషయాన్ని గవర్నర్ వద్ద ప్రస్తావించారు. ఒకవేళ సీఎం చేసిన విజ్ఞప్తిని గవర్నర్ తోసిపుచ్చితే ఈనెల 30 తర్వాత అజహరుద్దీన్ తన మంత్రి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. శు క్లాతో భేటీ సందర్భంగా విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించినట్టు సీఎంవో పేర్కొంది. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లోక్ భవన్ ఆధ్వర్యంలో జూన్ 12న ఎల్బీస్టేడియంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామనే విధంగా విద్యార్థుల నుంచి ప్రమాణపత్రం తీసుకోవాలని గవర్నర్ కోరారు. ఆయన చేసిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని సీఎం తెలిపారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తరం, దక్షిణం పేరిట విభజించే కుట్ర

**హైదరాబాద్,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 17వ తేదీ దేశ మహిళల చరిత్రలో ఒక చీకటి రోజుగా, బ్లాక్ డేగా మిగిలిపోతుందని, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండియా అలయన్స్ దేశంలోని మహిళలతో పాటు మొత్తం దక్షిణ భారత దేశాన్ని మోసం చేసిందని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే మండిపడ్డారు. మహిళలు చిరకాలంగా కోరుకుంటున్న 33 శాతం రిజర్వేషన్ బిల్లుతో పాటు, దక్షిణ దేశ రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును తీసుకునివచ్చిందని ఆమె ఆదివారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గుర్తు చేశారు. జనాభా నియంత్రణ పాటిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు భవిష్యత్తులో జనగణన తర్వాత అన్యాయం జరగకుండా రక్షణ కల్పించడమే ప్రధాని నరేంద్ర మోడీ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. అయితే లోక్‌సభలో ఈ బిల్లులు విఫలమైనప్పుడు కాంగ్రెస్, ఇండీ అలయెన్స్ పార్టీల నాయకులు దేశ ప్రయోజనాలను మరిచి, ఆ వైఫల్యాన్ని పండుగలా జరుపుకున్నారని వారి నవ్వులు, హగ్‌లు దేశాన్ని ఉత్తర-దక్షిణిగా విభజించే కుట్రకు నిదర్శనమని కేంద్ర మంత్రి శోభ మండిపడ్డారు. దక్షిణ భారతానికి న్యాయం చేసే ఉద్దేశంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతామని, కేవలం ఒక గంట సమయం ఇస్తే కొత్త బిల్లును తీసుకుని వస్తామని ప్రతిపాదించినప్పటికీ, కాంగ్రెస్, ఇండీ అలయన్స్ పార్టీలు దాన్ని తిరస్కరించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తమ రాజకీయ లాభాల కోసం, భవిష్యత్తులో ప్రాంతీయ విభేదాలను మరింత పెంచేలా వారు వ్యవహరించారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పదేళ్లుగా మహిళా సాధికారతకు పెద్ద పీట వేశామని విద్య, స్కాలర్‌షిప్‌లు, బీమా పథకాలతో పాటు ముద్ర లోన్లలో 60 శాతం, ఎంఎస్ఎంఇ సబ్సిడీల్లో 53 శాతం మహిళలకే అందించామని పేర్కొన్నారు. ప్రధానిగా ఎబి వాజపేయి ఉన్నప్పుడు స్వయం సహాయక సంఘాల ఆలోచనను విస్తరించి, ఇప్పుడు 3 కోట్లకు పైగా మహిళలను 'లఖ్ పతి దీదీలు'గా తీర్చిదిద్దిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, మహిళ చేతిలో డబ్బు ఉంటే కుటుంబానికి, దేశానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. నేటి మహిళలు రక్షణ రంగంలో ఫైటర్ జెట్‌లు నడుపుతూ దేశానికి సేవ చేస్తున్నారని, అయినప్పటికీ రాజకీయాల్లో వారికి సరైన అవకాశాలు రాకుండా కాంగ్రెస్ వంటి పార్టీలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో ముద్ర లోన్లలో 63-64 శాతం మహిళలకే దక్కాయని, ఎంఎస్ఎంఈ సబ్సిడీలు 53 శాతానికి పైగా మహిళలు పొందారని స్పష్టం చేశారు. కర్నాటక కోస్టల్ ప్రాంతంలోని మత్స్యకార మహిళల జీవనశైలిని ఉదాహరణగా చూపుతూ, మహిళల చేతిలో ఆర్థిక శక్తి ఉంటే నిర్ణయాధికారం ఎలా మారుతుందో ఆమె వివరించారు. కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయాలు కాంగ్రెస్‌లో మహిళలకు అవకాశం అంటే అది కేవలం ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీ వంటి ఒకే కుటుంబానికి పరిమితమని విమర్శించారు. దేశంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళలలో సీట్లు పెంచే ప్రతిపాదనను అడ్డుకోవడం ద్వారా ఇండియా కూటమి దక్షిణ భారతాన్ని మోసం చేసిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన వల్ల తెలంగాణలో ఎంపీ సీట్లు 17 నుండి 26కు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38కి పెరుగుతాయని, ఈ ప్రయోజనాన్ని ఇండీ కూటమి అడ్డుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకత్వం గురించి మాట్లాడుతూ, ఆ పార్టీలో కేవలం 'ఖాన్దాన్' (వారసత్వ) రాజకీయాలే నడుస్తాయని, జార్కిహోళి కుమార్తెకు టికెట్ ఇవ్వడాన్ని ఆమె ఉదహరించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో తనను తాను 'జాదూగర్' (మాంత్రికుడు) అని సంబోధించుకుంటూ అపరిపక్వంగా ప్రవర్తించారని ఆమె విమర్శించారు. సిఎంపై నిప్పులు చెరిగిన శోభ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజలకు చేసిన అన్యాయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్ల పెంపు, పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. చివరగా తెలంగాణ ముఖ్యమంత్రి కేవలం హైకమాండ్‌ను సంతోషపెట్టడానికే ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, హామీల అమలులో విఫలమై రాష్ట్ర ప్రజలను 'పిక్ పాకెట్' చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, ఎంపీ డికె అరుణ పాల్గొన్నారు.

# ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

**హైదరాబాద్,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని చెప్పారు. బోథ్ మాజీ ఎంఎల్ఎ, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్‌కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని..

ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. ఏ స్పిరిట్ తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందన్నారు. రాథోడ్ బాపూరావు ఉద్యోగాన్ని వదులుకుని తెలంగాణ ఉద్యమంలో పని చేశారని చెప్పారు. ఆయన తెలంగాణ జాగృతి నుంచే బిఆర్ఎస్‌లో చేరి రెండు సార్లు ఎంఎల్ఎ అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా నుంచి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు జాగృతిలో చేరారని అన్నారు. ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కాన్‌స్టిట్యూషన్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జెఎసి జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్‌పి మాజీ చైర్మన్, మాజీ ఎంఎల్ఎ చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జెఎసి నాయకులు ఆదివారం జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

(మొదటి పేజీ తరువాయి)

వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది. కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చింతల్, పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు దాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు.

## రేవంత్ మాటలకు ఎక్కువ..
## చేతలకు తక్కువ : హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ..చేతలకు తక్కువని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్ బిసిలో మృతదేహాలను బయటకు తీయని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, రైతుబంధు రూ.15 వేలు, బోనస్ ఇస్తామన్నారని ఇచ్చారా? అని ప్రశ్నించారు. రైతు డిక్లరేషన్ పై రాహుల్ గాంధీ పెదవి మూసుకున్నారని, రుణమాఫీపై మొదటి సంతకం అన్నారని.. దేవుళ్లపై భద్రాద్రి రాములు, యాదాద్రి లక్ష్మినర్సింహ స్వామి, మెదక్ చర్చిలపై ఒట్టు పెట్టారని మండిపడ్డారు. వంద రోజుల్లో రుణమాపీ చేస్తామని చెప్పారని, బ్యాంకుల అకౌంట్లు విలీనం కాకుండా రైతులకు రుణమాఫీలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మి డబ్బులు కట్టి మోసపోయారని, అసెంబ్లీలో రుణమాఫీపై నిలదీస్తే అయిందని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ వచ్చాక 4 రైతుబంధు వచ్చాయని..ఒక్క రైతుబంధే వేశారని.. రెండు విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, గత యాసంగికి ఇవ్వలేదని హరీష్ రావు దుయ్యబట్టారు.

## కేసుల భయంతో బానిసలా బతుకాలా..?..

**- సోదరుడు జగన్‌పై వైఎస్ షర్మిల విమర్శలు**



**అమరావతి,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని, బీజేపీతో పెట్టుకున్న అక్రమ పొత్తు తేటతెల్లమైందని ఆయన సోదరి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విపక్షం ముసుగులో ఉన్న వైఎస్సార్సీపీ సైతం ఆర్ఎస్ఎస్ పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని అన్నారు. బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయి..? అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించడంపై ఆమె స్పందించారు. టీడీపీ, జనసేనలను మించి మోదీని ఇంతలా మోయాలా..? మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే ముఖ్యమా..? అని ప్రశ్నించారు. అక్రమ డీ లిమిటేషన్ బిల్లుపై ఎన్‌డీఏ పక్షాన నిలబడ్డందుకు జగన్ సిగ్గుపడాలని షర్మిల అన్నారు.

## జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పుష్కరిణిల్లో నీరు నింపాలని, అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులుపర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణలో అన్నయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలని, జలధార-జలహారతిలో ప్రజలను భాగస్వాములు చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు.

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..

(మొదటి పేజీ తరువాయి)

భారీ ర్యాలీగా కేసీఆర్ సభా ప్రాంగణానికి వెళ్తారు. అనంతరం జీవన్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తారు.

## తుది ఒప్పందానికి బహుదూరం

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో పదేపదే విశ్వాస ఉల్లంఘనలు జరుగుతున్నాయని పేర్కొంటూ శనివారం హొర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ముందు హొర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించడానికి నౌకలు రుసుము చెల్లించాలని ఇరాన్ ఒత్తిడి చేసింది. రుసుము చెల్లించే నౌకలకు చెల్లించని వాటి కంటే ప్రాధాన్యత ఉంటుందని ఒక సీనియర్ ఇరాన్ అధికారి సీఎన్ఎన్‌కి తెలిపారు. ఈ చర్య అమెరికాతో చర్చలను క్లిష్టతరం చేసినప్పటికీ హొర్ముజ్ జలసంధిలోని పరిస్థితిని ఘాలిబాఫ్ ఇరాన్‌కు ఒక వ్యూహాత్మక విజయంగా అభివర్ణించారు. శత్రువును మేము నాశనం చేయలేదు. వారి వద్ద ఇప్పటికీ డబ్బు, ఆయుధాలు ఉన్నాయి. కాని వ్యూహాత్మకంగా మా చేతిలో వారు ఓటమి పాలయ్యారు అని ఘాలిబాఫ్ వ్యాఖ్యానించారు. చర్చలు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదని, అందువల్ల ఏదైనా పురోగతి సాధించడానికి ఇంకా చాలా సమయం పడుతుందని ఆయన సూచించారు. చర్చల్లో చాలా అంతరాలు ఉన్నాయని, తుది షరతులపై చర్చించే దశకు ఇరు పక్షాలు ఇంకా చేరుకోలేదని ఆయన చెప్పారు. **మా అణు హక్కులను కాదనడానికి ట్రంప్ ఎవరు?**ఇరాన్ అణు హక్కులను నిరాకరించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అదివారం స్పష్టం చేశారు. సమీపిస్తున్న కాల్పుల విరమణ గడువుకు ముందు అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మేం అణు హక్కులను వినియోగించుకోకూడదని ట్రంప్ ఆదేశిస్తున్నారు. అది ఏ నేరానికి అనేది చెప్పడం లేదు. ఒక దేశం హక్కులను హరించడానికి ఆయన ఎవరు? అని జెష్కియన్ అన్నట్లు ఐఎస్ఎన్ఏ వార్తా సంస్థ పేర్కొంది.

## వైఫల్యం మీదే.. దిగిపోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు, పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

**విరుధునగర్, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పేలుడుతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొన్నది. సహాయక చర్యల కోసం అత్యవసర బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను వెంటనే విరుధునగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారని చిరంజీవి చెప్పారు. వైద్యుల సూచన మేరకు సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చునని తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 'మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు' అని చెప్పారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. 'ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను' అని బదులిచ్చారు. మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దామని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దీనికి పవన్ స్పందిస్తూ.. నా ఆరోగ్యం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ.. నేను క్రమంగా కోలుకుంటున్నా అని పేర్కొంటున్నారు. మీ ఆదరణకు కృతజ్ఞుడను అని బదులిచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలని తమ సందేశాల్లో పేర్కొన్నారు.

# తొర్రూరు పట్టణంలో ఘనంగా శ్రీ రుద్రయాగం చండీయాగం

**● ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి**







**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన చతుస్సష్టి కుండాత్మిక శ్రీ రుద్రయాగం సహిత చండియాగం ఘనంగా నిర్వహించారు ఈ మహాయాగంలో 108 దంపతులు పాల్గొని విశేష భక్తిశ్రద్ధలతో యాగ కార్యక్రమాలను జరిపించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రాంతంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ యాగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. యాగశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగంలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదిస్తూ వారి కుటుంబాలకు శాంతి, సౌఖ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సత్సంకల్పాలు కలిగిస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. లోకక్షేమం కోసం నిర్వహించే యాగాలు ఎంతో పవిత్రమైనవని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. చండియాగాన్ని నిర్వహించిన బ్రహ్మశ్రీ కాసోజు సాయినాథాచార్యులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇంత పెద్ద స్థాయిలో యాగాన్ని విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడుతూ, వారి సేవలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్ , వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేశారు. యాగం సందర్భంగా నిర్వహించిన హోమాలు, పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. మొత్తం కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో జరిగింది.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు

**కాంగ్రెస్ నేతలకు ఘన సన్మానం**

**పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తాం**

**కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరము కృషి**

**సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరేలా కృషి చేస్తాం**

**ప్రతిభ పూనిన జిల్లా కాంగ్రెస్ నాయకులు**



**కల్లూరు, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో పనిచేసిన నాయకులకు గౌరవ స్థానం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పట్టణంలో శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. మత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె సిరా ఉద్దీన్‌లను శాలువాలతో సత్కరించారు. కల్లూరు మండలానికి చెందిన నాయకులకు జిల్లా స్థాయిలో గౌరవ స్థానాలు దక్కడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీలో స్థానం కల్పించి గౌరవించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం అని తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం అని తెలిపారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల దరి చేరేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేస్తాం. ప్రజల విశ్వాసాన్ని మరింతగా పెంచే విధంగా పనిచేస్తాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచడం మా లక్ష్యం అని పేర్కొన్నారు. జిల్లా నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి శ్రమిస్తామని ఇతర నాయకులు కూడా పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచే దిశగా కలిసి పనిచేస్తామని తెలిపారు. నాయకుల సన్మాన కార్యక్రమం ఉత్సాహపరిత వాతావరణంలో సాగగా నాయకుల సన్మానం ద్వారా పార్టీ పట్ల నిబద్ధత విశ్వాసము మరోసారి ప్రతిఫలించింది కాంగ్రెస్ పార్టీ సేవలను గుర్తించి గౌరవించడం నాయకులు కొత్త ఉత్సాహాన్ని నింపిందని, నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి కొండయ్య, యరమల నర్సిరెడ్డి, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ భూక్య రవీంద్రబాబు, యరకరెడ్డి బసివి రెడ్డి, వణుకూరి నర్సింహారెడ్డి, యలమ రెడ్డి వెంకట రామిరెడ్డి, శీలం నారాయణ రెడ్డి, బొడ్డు అప్పయ్య, ఎస్.కె నబీ, వేముల కృష్ణ, ఎస్.కె జానీ, ఎస్.కె భాజీ, అవులూరి శ్రీనివాస రెడ్డి, జక్కు కృష్ణయ్య, అంజమ్మ, శ్రీను పాల్గొన్నారు.

# కుటుంబానికి తోడుగా నిలిచిన బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్

**వడదెబ్బతో మృతి చెందిన సతీష్**

**కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం.**




**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కురవి మండలం బంచరాయితండలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బానోత్ సతీష్ (తండ్రి బిక్కు) వడదెబ్బకు గురై మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ కష్టసమయంలో గ్రామంలోని "హెల్పింగ్ హ్యాండ్స్" సేవా బృందం ముందుకు వచ్చి మానవతా విలువలను చాటుకుంది. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సతీష్ కుటుంబానికి రూ. 20,000లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ఏప్రిల్ 11 రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రతిరోజూ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సతీష్, ఆ రోజు కూడా సాధారణంగానే పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అయితే రాత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురై వాంతులు, విరోచనాలతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని వివరించారు. సతీష్‌కు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబం పూర్తిగా అతని ఆదాయంపై ఆధారపడి ఉండటంతో, అతని మరణం వారి జీవనాధారాన్ని కుదిపేసింది. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు స్పందించి వెంటనే సహాయం అందించడం గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంది. గత 7 సంవత్సరాలుగా ఈ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం, పేద కుటుంబాల్లో మరణాలు సంభవించినప్పుడు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. "ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఎవరికైనా కష్టం వస్తే ముందుండి సహాయం అందిస్తాం" అని గ్రూప్ సభ్యులు స్పష్టం చేశారు. బంచరాయితండలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగడం సమాజంలో సహానుభూతి, పరస్పర సహకార భావనలను మరింత బలపరుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మానవత్వం చాటుకున్న కురవి పోలీస్

**కష్టసమయంలో వలస కూలి**

**కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం**



**మహబూబాబాద్ జిల్లా కురవి ఏప్రిల్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం బలపాల గ్రామంలో జరిగిన విషాద ఘటనలో కురవి పోలీసుల మానవత్వం వెలుగులోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా నివాసి హిడ్మా సోరి (46) జీవనోపాధి కోసం వలస కూలిగా మామిడికాయలు కోయుటకు బలపాల గ్రామానికి వచ్చి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతి రోజు రాత్రి తేనే తాగే అలవాటు ఉన్న హిడ్మా సోరి, ప్రమాదవశాత్తు తేనే అనుకుని పక్కన ఉన్న డబ్బాలోని పురుగుమందును తాగాడు. కొద్ది సేపటికి కడుపు నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తాను తాగిన పదార్థాన్ని పరిశీలించగా పురుగుమందు తాగినట్లు గ్రహించి, వెంటనే తనతో కలిసి పని చేస్తున్న బంధువులకు విషయం తెలియజేశాడు. వారు మృతుడిని వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో తెల్లవారుజామున సుమారు 1.30 గంటల సమయంలో హిడ్మా సోరి మృతి చెందాడు. మృతుని అల్లుడు ముడమి దేవా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వలస కూలిగా వచ్చి దురదృష్టవశాత్తు మరణించిన మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మృతదేహాన్ని స్వగ్రామమైన దంతేవాడ జిల్లా తరలించేందుకు కురవి పోలీసులు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురవి రెండో ఎస్ఐ జయకుమార్, పోలీస్ సిబ్బంది హరిబాబు, రమేష్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్స్ బంద్

**ములుగు జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్**

**ములుగు జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19 మరియు 20 తేదీల్లో కొనసాగుతోంది.**






**ములుగు ప్రతినిధి ఏప్రిల్19(పి సి డబ్ల్యూ న్యూస్ ):** ములుగు జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19 మరియు 20 తేదీల్లో కొనసాగుతోంది. ఫ్లెక్సీ ప్రింటింగ్‌కు ఉపయోగించే కలర్స్ (ఇంక్) మరియు ఇతర ముడి పదార్థాల ధరలు ఒక్కసారిగా 50 శాతం పెరగడంతో యజమానులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. పెరిగిన మెటీరియల్ ధరలను తగ్గించాలని లేదా ప్రింటింగ్ చార్జీలను సవరించుకునేందుకు వీలుగా అసోసియేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. ములుగు జిల్లాలోని అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల యజమానులు ఏకమై, ఈ రెండు రోజుల పాటు కార్యకలాపాలను నిలిపివేసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో శ్రీను ఫ్లెక్సీ ములుగు స్ స్ ప్రింటర్స్ ములుగు శ్రీనివాస ప్రింటర్స్ ములుగు మైన ఫ్లెక్స్ పస్రా దివ్య ఫ్లెక్సీ ఏటూరునాగారం వారు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర సేవా సమితి సేవలు భేష్

**● కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలో చలివేంద్రం ప్రారంభం**

**● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్19( పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరాంధ్ర సేవా సమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలో ఉత్తరాంధ్ర సేవా సమితి అధ్యక్షులు దండుగుల తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఉత్తరాంధ్ర సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సమితి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటికే రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని చిన్నతరహా పరిశ్రమలు యజమానులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న శాంతివనం స్మశాన వాటికలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకుడు ఎంకె. బద్రోద్దీన్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ఉత్తరాంధ్ర సేవా సమితి నాయకులు ఎ. చందు, బి. లక్ష్మణ్ రావు, కె. లక్ష్మి నారాయణ, టి. యర్రంనాయుడు, టి. ఉమాశంకర్, కె. రవిశంకర్, సి. అనిల్ కుమార్, బి. అప్పన్న, బి. శమం, పి. ధనుంజయ, రాంబాబు, బి. జగదీష్, రాము, బి. ఆనంద్ రెడ్డి, వెంకట రావు, శేషగిరి, కె. నీలకంఠం, శంకర నారాయణ, బి. ప్రసాద్, ఉమా మహేశ్వర రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లిటిల్స్ స్కాలర్స్ స్కూల్‌కు గ్లోబల్ లీడర్షిప్ అవార్డు

**● ఉత్తమ విద్య ప్రమాణాలు, ఆధునిక విద్యా విధానాలు ప్రామాణికంగా అవార్డు ● ప్రముఖ నటి, ఎంపీ జయప్రద చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్కూల్ యాజమాన్యం**







**బోడుప్పల్, ఏప్రిల్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని లిటిల్ స్కాలర్స్ స్కూల్ కు గ్లోబల్ లీడర్షిప్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ నటి, ఎంపీ జయప్రద చేతుల మీదుగా స్కూల్ డైరెక్టర్ పూర్ణచ్చందర్ రావు, ప్రిన్సిపల్ ఓంకారేశ్వరి స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఓంకారేశ్వరి మాట్లాడుతూ అత్యుత్తమ విద్యా విధానాలను అవలంబిస్తూ మెరుగైన విద్య అందించడంలో లిటిల్ స్కాలర్ స్కూల్ ముందుంటుందని, ఆధునిక టెక్నాలజీ సహాయంతో విద్యార్థులకు అర్థవంతమైన విద్యా బోధన, స్కూలు యొక్క క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉపాధ్యాయుల అంకితభావం, కృషి పరిగణలో తీసుకొని గ్లోబల్ లీడర్షిప్ అవార్డు అందించడం జరిగిందని, అవార్డు రావడంలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నామని, ఎవడు స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన ఉద్యమం అందించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు.

## ఏప్రిల్ 20న సోమవారం ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా (నేడు) అనగా ఏప్రిల్ 20, నుండి వారం రోజులు సంక్షేమ వారోత్సవాలు (సోమవారం మొదటి రోజు ప్రారంభం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,జిల్లా యంత్రాంగం సంక్షేమ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా క్షేత్రస్థాయి లో జిల్లా అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.కావున ప్రజలు ప్రజావాణి దరఖా స్తులతో ఈ సోమవారం కార్యాలయమునకు రావద్దని ఆమె కోరారు.

## ఆకునూరు జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ జిల్లా,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):**సైదాపూర్ మండలంలోని ఆకునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1996-97 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొని, పరస్పరం ఆత్మీయ పలకరింపులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.పరిచయ కార్యక్రమాలు, మధుర స్మృతులతో కార్యక్రమం ఉత్సవ వాతావరణంలో కొనసాగింది. పూర్వ విద్యార్థులందరూ కలిసి తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధ్యతండాలో అంగరంగ వైభవంగా పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**రఘునాథపాలెం, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండలం బాధ్యతండా గ్రామంలో మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడినాయి. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు హాజరై ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరు నాయక్, సర్పంచ్ పెంట్యా నాయక్, నునవత్ రవి, నునవత్ కమిషన్ మర్చంట్ దశ్రు తదితరులు పాల్గొని పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం పువ్వాడ అజయ్ కుమార్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడంతో బాధ్యతండా గ్రామం పండుగ కాంతులతో కళకళలాడింది.



# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

**• హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ ...**





**కరీంనగర్,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. మరొక మహిళా వక్త నీలిమా మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు గూడ అశోక్ రెడ్డి, మేకల ఓంప్రకాశ్, డిప్యూటి మేయర్ సునీల్ రావు, కార్పోరేటర్ లు నాంపల్లి రేణుక శ్రీనివాస్, సాగాని కొమురయ్య మరియు దక్షిణా మూర్తి, నాగరాజు, గజేందర్, రవీందర్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మామిడి రమేశ్, ఆదిరెడ్డి, భగత్ నగర్ బస్తీ లోని వివిధ కాలనీల నుండి తరలివచ్చిన హిందూ బంధువులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా: బండారి లక్ష్మారెడ్డి

**• ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్ ) డైరీ ఆవిష్కరణ**





**ఉప్పల్, ఏప్రిల్ 19 (పిసి డబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చునని సూచించారు. ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా) నూతన సంవత్సర -2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్, క్లబ్ ప్రధాన సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని కూడా అసెంబ్లీలో లేవనెత్తానున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేలా కూడా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, తెలంగాణా హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ ఛైర్పర్సన్ డా: శ్రీవాణి చౌదరి, లీగల్ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు,వివిధ పార్టీల నాయకులు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకారపు అరుణ్ పటేల్, నెర్ధం భాస్కర్‌గౌడ్, కోల రవికుమార్‌గౌడ్, ఎండి. రఫిక్, కంది శ్రవణ్ కుమార్, జలీల్‌పాషా, గుడి మధుసూదన్‌రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, పిట్టల నరేష్, తెలంగాణ సంపత్, నాగరాజు, చల్ల వీరారెడ్డి, మార్నేని ఫణీంద్ర, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, పూజల ప్రభాకర్, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు,సకినాల ప్రసాద్, మేకల దయాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, సలహాదారులు బెలిదే అశోక్ గుప్తా, సంయుక్త కార్యదర్శి వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీర్తి శ్రీనివాస్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు ఆనంద నరసింహారెడ్డి, పంబిళ్ల కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్లు కీర్తి సంతోష్ రాజ్, పయ్యావుల సంతోష్, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలి.







**కరీంనగర్,ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్):** హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని, హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా హిందూ సమాజం ముందుకు కొనసాగాలని హిందూ శ్రీశ్రీశ్రీ యోగేష్ ప్రభూజీ ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు భాగ్యనగరం స్వామీజీ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున గిద్దెపెరుమాండ్ల మైదానం లో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలన్నారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ అఖిలభారతీయ కార్యాకారిణి సభ్యులు ఆదరనీయ భాగయ్య మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. సేవికా సమితి బాధ్యులు లెక్కల రమాదేవి మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరూ పాటించాలని తెలిపారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు , సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల నర్సింహారెడ్డి , రావుల శ్రీనివాస్ లతోపాటు రాంపూర్ బస్తీ లోని కోతిరాంపూర్, కట్టారాంపూర్, అలకాపూరి కాలనీ మరియు పోచమ్మ వాడ హిందూ బంధువులు పాల్గొన్నారు. **కాపు వాడ బస్తీ హబస్తీసమ్మేళన ఆహ్వాన పోస్టర్ ..** ఈనెల 27న కరీంనగర్ పట్టణం కాపు వాడ, మారుతి నగర్ బస్తీలో జరిగే హిందూ సమ్మేళన ఆహ్వాన పోస్టర్ ను ఆదివారం రోజున ఆవిష్కరించారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని శ్రీ మాత అమ్మ భవాని హిందూ సమితి అధ్యక్షులు ధనపురి సాగర్ ఈ సందర్భంగా కోరారు. సమితి గౌరవ అధ్యక్షుడు యంసని అశోక్ కార్యదర్శి మ్యాడశీ కిరణ్ కోశాధికారి రావికంటి సత్యనారాయణ బస్తీకి చెందిన వివిధ కుల సంఘల పెద్దలు,35 36 డివిజన్ కార్పొరేటర్ లు సాధవేణి సుజాత శ్రీనివాస్, తోట అనిల్,వివిధ క్షేత్రాల నాయకులు ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో యువత సృజనాత్మకతకు నూతన వేదికగా “ఆహారవీధి” ప్రారంభం




**ఖమ్మం, ప్రతినిధి ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని మమతా మెడికల్ కాలేజీ పాత గేట్ సమీపంలో యువకులు ఏర్పాటు చేసిన “ఆహారవీధి” (ది స్ట్రీట్ ఆఫ్ ఫ్లేవర్స్) కేఫే ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కేఫే ప్రారంభోత్సవం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, యువత ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా మారింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్, టీడీపీ నేత కేతినేని హరీష్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, బిక్కసాని జశ్వంత్, మదూరి ప్రసాద్, మదూరి సైదారావు తదితర ప్రముఖులు హాజరై కేఫేను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. “ఆహారవీధి” వంటి వినూత్న ఆలోచనలు నగరానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తాయని అన్నారు.కేఫేను స్థాపించిన గుమ్మడెల్లి ప్రశాంత్ మరియు వారి బృందాన్ని అభినందిస్తూ, వ్యాపారంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్థానికులకు రుచికరమైన వంటకాలతో పాటు స్నేహపూర్వక వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కేఫేను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# డంపింగ్ యార్డ్ రద్దుపై కాంగ్రెస్ సర్కార్ వెంటనే ప్రకటన చేయాలి..

**- ప్రజల గోడు ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, పట్నాలు వేసి దేవుణ్ణి వేడుకునే స్థితి రావడం బాధాకరం...**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**







**హుజూరాబాద్,ఏప్రిల్19(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, వెంటనే డంపింగ్ యార్డ్ రద్దు చేస్తున్నామనే ప్రకటన చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం జేఏసీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జరుగుతున్న ఆందోళన , నిరసనకార్యక్రమాలలో భాగంగా స్థానిక గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డ్ భారీ నుండి మమ్మల్ని కాపాడాలని భగవంతుని వేడుకుంటూ ఐయినవోలు మల్లన్న పట్నాలు వేశారు.మల్లన్న పట్నాలు వేసిన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెల రోజులుగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దని ప్రజలు రోడ్డెక్కి మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం జేఏసీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అనేక ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా, రద్దు చేసేలా ప్రకటన చేయాలని ప్రజలంతా మూకుమ్మడిగా దేవుని వేడుకుంటూ పట్నాలు వేసే దయనీయ పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని తీసుకువచ్చి అశాంతి, అలజడిని సృష్టించిందని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆ దిశగా వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి కొండాల్ రెడ్డి తూర్పాటి రాజు కౌన్సిలర్ పంజాల మనోజ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు నాయకులు పైళ్ల వెంకట్ రెడ్డి యాంసాని శశిధర్ నరాల రాజశకర్ సబ్బ.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గోపాల్ రెడ్డి నగర్ రాజీవ్ ఎన్‌క్లేవ్‌లో యూజీడీ పనుల ప్రారంభోత్సవం




**కాప్రా ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాప్రా డివిజన్ పరిధిలోని గోపాల్ రెడ్డి నగర్ రాజీవ్ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో 1,32,00,000 వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా ఘనంగా ప్రారంభించారు. ఈ పనులు ఇంకా పూర్తికాని దశలో ఉండగా, ప్రాంత అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక ప్రారంభంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అచంచలంగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి పనుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ అప్పలనాయుడు, డిప్యూటీ జనరల్ మేనేజర్ హర్షిత రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ అమర్‌నాథ్ పాల్గొన్నారు. అలాగే కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్రుద్దీన్, ఇంద్రయ్య, గిల్బర్ట్, మల్లా రెడ్డి, మహేష్, భాస్కర్ గౌడ్, గణేష్, సరోజ, శ్రీనివాస్, లింగారెడ్డి, శివలింగం, కృష్ణగౌడ్, శ్రీకాంత్ గౌడ్, సీను, మోహన్, దివ్యలత తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రాంతంలో పారిశుద్ధ్య సదుపాయాలు మెరుగుపడి, ప్రజలకు దీర్ఘకాలిక ఉపశమనం లభించనుందని అధికారులు తెలిపారు.

# కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో SIR2026 ఓరియెంటేషన్ & ట్రైనింగ్ విజయవంతం..









**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన SIR (Special Intensive Revision 2026) ఓరియెంటేషన్ & ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా హాజరై శిక్షణలో పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అబ్దుల్ ముజీబ్ అయ్యూబ్, ఎహ్తెషామ్ ఉల్ హక్, వసీం అక్రమ్ బూత్ లెవల్ ఏజెంట్స్ పాత్ర, బాధ్యతలు, ఎన్యుమరేషన్ ఫార్ములు, ఓటర్ల ధృవీకరణ, సెల్ఫ్ మ్యాపింగ్, ప్రోజెనీ మ్యాపింగ్, క్లెయిమ్స్ మరియు ఆబ్జెక్షన్స్ ప్రక్రియ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. SIR2026 ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లుగా సేవలందించేందుకు ఆసక్తి చూపిన కార్యకర్తలు ఎన్నికల విధానాలు, సాంకేతిక అంశాలపై స్పష్టత పొందారు. పారదర్శక ఓటరు జాబితా కోసం పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజలకు సహాయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ చైర్మన్ శ్రవణ్ నాయక్, నేహాల్ అహ్మద్, అహ్మద్ అలీ, లేయిక్ ఖాద్రీ, అబ్దుల్ రహేమాన్, ముస్తాక్ అహ్మద్, ఎండీ చాంద్, ఆమెర్, గంగుల దిలీప్, జమీల్ అహ్మద్, భాయ్ బషీర్, అబ్దుల్ బారి, ఇక్రమ్, అజీం, సలీం, ఖాజా పాషా, అహ్మద్ సర్వర్ ఖాన్, ఎండీ ఖలీంమొద్దీన్, ఫజల్ సలీంమొద్దీన్, బొబ్బిలి విక్టర్, సుంకరి గణపతి, హసీనా, శిల్ప, వసీం, రాజ్ కుమార్, ఇమ్రాన్, ఖాజా ఖాన్, కరీం, అజీమ్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి నగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం...








**కరీంనగర్, ఏప్రిల్19(పీసీడబ్ల్యూ న్యూస్): కరీంనగర్** హిందూ సమ్మేళన సమితి (జ్యోతి నగర్ ) ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి.ఏ నిరంజనా చారి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా దేశాహితం కోసం, హిందూ ధర్మ , సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం పనిచేస్తుందన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు.ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా సామాజిక సమరత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ ఆచరణ, పౌర బాధ్యత నియమాలు అనే ఐదు అంశాల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం హిందూ సమ్మేళనాలు హిందూ సమాజం ఐక్యతతో కొనసాగాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగాసమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం, ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. చిన్మయ మిషన్ ఆచార్యులు బ్రహ్మచారి అక్షయ చైతన్య, సినీనటి, కల్చరల్ ఆక్టివిస్ట్ పూనమ్ కౌర్, తెలంగాణ పద్యసారస్వత పీఠం అధ్యక్షులు భాను ప్రకాష్ లు మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నగర్ హిందూ సమ్మేళన ఉత్సవ సమితి కమిటీ బాధ్యులు, జ్యోతి నగర్ బస్తి ప్రముఖులు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో ఉపాధి కూలీలు ఫోటో కోసం నిలబడాల్సిందేనా?.

**-త్రాగునీరు లేక అల్లాడుతున్న కూలీలు.**

**-ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీడను కల్పించాల్సిన అధికారులు ఎక్కడ?.**

**-వచ్చేది 7 గంటలకు వెళ్ళేది 12 గంటలకు?.**





**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** అందరికీ ఉపయోగపడే విధంగా పనులు చేస్తే ఆ పని గ్రామానికి ఎంతో మేలు జరుగుతుంది. చెరువు నుండి వస్తున్న కాలువలు పూడిక తీసిన రైతులకు ఎంతో ఉపయోగమే. ఉపాధి హామీ కూలీలకు పని కల్పించేందుకు చెరువులలో ,కుంటలలో గోతులు తోవ్విస్తే దేనికి ఉపయోగపడుతుంది. అక్కడ తీసిన మట్టిని పక్కనే పోయటం వచ్చే వర్షాలకు అది పూడుకుపోయి మరో సంవత్సరానికి ఆ పని ఎవరికి ఉపయోగ పడక నిరుపయోగంగానే మిగులుతుంది. వివరాలలోనికి వెళితే మహబూబాబాద్ జిల్లా, తోరూర్ మండలంలోని గుర్తుర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్న వారికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని కొందరు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం పక్కనే ఉన్న కుంటలో గోతులు తవ్వే పని ఉపాధి కూలీలతో నిర్వహిస్తున్నారు. పనులు నడిచే ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ లేక కూలీల పైన ఉన్న మేటులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని కూలీలకు నీడ కోసం టెంట్ వేయించాల్సి ఉండగా అదేమీ చేయకుండా తుమ్మ చెట్ల నీడలో కాలం వెళ్లదీస్తున్నారు. గ్రామంలో మొత్తం 250 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ప్రతినిత్యం 100 నుండి 150 మంది కూలీలు పనులకు వస్తున్నారని వీరందరికీ తాగునీటికి మినరల్ వాటర్ అందించాల్సిన వారే20 లీటర్ల క్యాన్ వాటర్ ని బోర్ పంపుల వద్ద నీటిని తేస్తూ తాగిస్తున్నారని కొందరు కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామం నుండి విధులకు రావలసిన కూలీలు ఒకే సమయానికి రాకపోవడం వారి ఇష్టారాజ్యంగా పనులకు వస్తున్నారని అలా వచ్చిన వారితో కొత్త ఇబ్బందులు ఎదురవుతున్నాయని పర్యవేక్షించే మేటులు పేర్కొంటున్నారు. కుంటలో తవ్వి గోతులు దేనికి ఉపయోగపడతాయని మేటులను వివరణ కోరగా అధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఐదు మీటర్ల లోతు గోతులను తవ్వితే వచ్చే వర్షాకాలంలో చేపల చెరువుగా మారుతుందని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులు చేసే ఇతర గ్రామపంచాయతీలలో పనికి వచ్చినప్పుడు మాత్రమే ఒకసారి వారిని ఫోటో తీస్తారని వారి సమయాన్ని బట్టి పని పూర్తి చేసుకొని వెళ్లిపోవడం జరుగుతుందని అన్నారు. గుర్తుర్ గ్రామంలో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు మాత్రం ఫోటో పేరుతో మండుటెండలో నిలబెట్టడం సరైన పద్ధతి కాదని ఇంటి నుండి ఉదయాన్నే వస్తే ఫోటో పేరుతో మండుటెండలో గంటన్నర సేపు నిలబెట్టుతున్నారని వారి ఇంటికి వెళ్లేసరికి 12:30 సమయం పడుతుందని ఇదేమిటి అని ప్రశ్నించేవారు లేక ఇష్టారాజ్యంగా అధికార పర్యవేక్షణ లేకపోవడంతో అక్కడున్న వారు కూలీలతో ఆటలు ఆడుకుంటున్నారని కొందరు కూలీలు నడవలేక పోతున్నామని సమయపాలన పాటిస్తూ కూలీలను ఉదయం 10 గంటల వరకు పంపించే ఏర్పాటు చేయాలని వారు వేడుకుంటున్నారు. సరైన తాగునీరు లేక గొంతు ఎండుకపోవచ్చు ఎవరికీ చెప్పుకోలేని బాధలు అనుభవిస్తున్నామని అంటున్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, కార్యదర్శులు ఉపాధి హామీ కూలీల విషయంలో తగిన శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి కావలసినవి ఏర్పాటు చేయాలని అంటున్నారు. వారి రూట్లలో ఇంటికి వెళ్లే కూలీలకు వడదెబ్బ తగిలితే నష్టపోయేది ఎవరు?. వారి ప్రాణాలను కాపాడే అధికారులు నిర్లక్ష్యం వహిస్తే?.ఏదైనా అనుకోని సంఘటన జరిగితే బాధపడాల్సింది కూలీలే నా అధికారులకు బాధ్యత ఉండదా అంటున్నారు?.

# వృద్ధాశ్రమంలో జపాన్ ప్రతినిధుల సందడి వి.బి. ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమం.. వృద్ధులకు భరోసా...







**కరీంనగర్ సాంస్కృతికం, ఏప్రిల్ 19 (పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ నగరంలోని వి.బి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో ఆదివారం ప్రత్యేక సందడి నెలకొంది. స్థానిక నిర్వాహకులు, జపాన్‌కు చెందిన తమ వ్యాపార భాగస్వాములతో కలిసి ఆశ్రమ నివాసితులకు ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జపాన్ ప్రతినిధి బృందం వృద్ధులతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కొరతను ప్రతినిధుల బృందానికి నిర్వాహకులు వివరించారు. వృద్ధుల జీవన పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రతినిధులు, వారి దీనస్థితిని చూసి చలించిపోయారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ, వి.బి. ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు.**అండగా ఉంటాం:** భవిష్యత్తులోనూ ఫౌండేషన్ కార్యకలాపాలకు తమ వంతు సహకారం అందిస్తామని జపాన్ ప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సమాజంలో వృద్ధుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గుమ్మంలో గ్యాస్ట్రో అధునాతన వైద్య సేవలు

**సేవా దృక్పథంతో సరసమైన ధరలలో ఖమ్మం కేజీహెచ్ ఆసుపత్రి సేవలు ప్రారంభం**

**కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ**

**ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు**









**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పే బ్యాక్ టూ సొసైటీ అనే సేవా దృక్పథంతో, గ్యాస్ట్రిక్ సమస్యలపై ప్రజల్లో సంపూర్ణ చైతన్యం, అవగాహన కల్పించాలని, వ్యాధి బారిన పడిన వారికి సరసమైన ధరలలో వైద్య సేవలు అందించేందుకు ఖమ్మం గుమ్మంలో గ్యాస్ట్రో అధునాతన వైద్య సేవలను ప్రారంభించామని కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ లు అన్నారు. జీవనశైలి మార్పుల వల్ల వస్తున్న అనేక రకాల గ్యాస్ట్రిక్ సమస్యలపై ప్రజల్లో సంపూర్ణ చైతన్యం, అవగాహన కల్పించడంతో పాటు అధునాతన వైద్య సేవలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని, దాన్లో భాగంగా ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఖమ్మం నగరంలో 'ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్' ను ఆదివారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి తుంబూరు దయాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు లు కలసి ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక బాధ్యతగా తమ వంతు ఆధునిక వైద్యశాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన కేజీహెచ్ వైద్య బృందాన్ని అభినందించారు. సమాజంలో అనేకమంది గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతూ సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుల అవసరం ఖమ్మం నగరానికి మరింతగా ఉందని, కేజీహెచ్ ప్రారంభంతో ఈలోటు భర్తీ అయ్యిందన్నారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ కు సమీపంలో గత 50 ఏళ్లుగా అనేకమంది వైద్యులు సేవలందించిన భవనంలో నూతనంగా కేజీహెచ్ ఆసుపత్రిని ప్రారంభించడం వల్ల ప్రజలకు అతి సమీపంలోకి గ్యాస్ట్రిక్ వైద్యం వచ్చినట్లు అయిందన్నారు. ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించడం చాలా సాహసోపేతం అన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ, డైరెక్టర్ అడ్మిన్ అరుణ గోగిరెడ్డి, డైరెక్టర్ మార్కెటింగ్ స్వాతిరెడ్డి పరుపాటి లను వైద్య ప్రముఖులు యూరాలజిస్ట్ డాక్టర్ గుర్నాధరావు, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, పలమనాలజిస్ట్ డాక్టర్ గోపగాని సురేందర్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ పెద్దిరెడ్డి సుదీంధర్ రెడ్డి, పీడియాట్రిషన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఎస్ పాపారావులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, నగరంలోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ శ్రీరామ్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మందడపు సుజాత రెడ్డి, కార్యదర్శి నున్న రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సంతోష్, ఈసీ సభ్యులు కోట వెంకటరెడ్డి, స్నేహ డయాగ్నస్టిక్స్ అధినేత గొట్టిముక్కల నర్సిరెడ్డి, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శేషు ప్రసాద్, ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిద శ్రీనివాసరావు, నగరంలోని ప్రముఖ వ్యాపార సంస్థ తెలంగాణ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్నర్ మోటమర్రి లక్ష్మీనారాయణ, పలు రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేషన్ అధ్యక్షులు దీపక్ చౌదరి, కార్యదర్శి వడ్డెబోయిన శ్రీనివాసరావు, కాంగ్రెస్ నగర నాయకులు గౌని హనుమంతరావులతో పాటు సేవా భారతి నుంచి నారాయణరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు గెల్లా సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుంచి అశోక్, జర్నలిస్టు సంఘాల నాయకులు ఆకుతోట ఆదినారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

**• కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు**

**డాక్టర్ పిడమర్తి రవి**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్దది అని, దాదాపు 37 లక్షల జనాభా ఉందని, 11 శాతం ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలు ఐదు మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీ లేరని, నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇకపై ప్రభుత్వం ఇచ్చే ఏ నియమకాలవైనా మాదిగలకు 11 శాతం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నామినేటెడ్ పోస్టులలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

**మధిర మా మాదిగల ఆత్మ గౌరవం:టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్** మధిర మా మాదిగల ఆత్మగౌరవమని టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణన చేయించి ఆ నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఉందని, ఖమ్మం జిల్లాలో 2 లక్షలకు పైగా అతిపెద్ద కులంగా ఉందని అన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01 శాతం, సత్తుపల్లిలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. జిల్లాలో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మధిరలో అత్యధిక మాదిగలు 60 వేల వరకు ఉన్నారని, అటువంటి చోట కూడా మాదిగ గాని, కనీసం మాల గాని లేరని, ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. దీనిపై పార్టీ పెద్దలు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవమని, ఈసారి కచ్చితంగా మధిరను సాధించి తీరుతామన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను మాదిగలకే సాధించి తీరుతామన్నారు. జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారని, అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమని అన్నారు. మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రికి, టిపిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50 శాతం పైగా ఉన్నారని, వారికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు, ఖమ్మం లోక్‌సభ సీటును కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, కనకం మైసయ్య, కోటపుర్తి భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్, జిల్లా విజయకుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు తొలగించాలి

**జెవివి విద్యా సదస్సులో**

**వక్తల డిమాండ్**

**కామన్ స్కూల్ విదానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదన**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉన్నత విద్యలో అశాస్త్రీయమైన కోర్సులు ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా తొలగించాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసదస్సు డిమాండ్ చేసింది. ఖమ్మంలోని డిపిఆర్సి భవన్‌లో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విద్యాసదస్సులో ఎన్ఈపి -2020 ఉన్నత విద్య-తీరుతెన్నులు అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం, ఎన్‌సిఎఫ్ -2023 పాఠ్యాంశాల్లో మార్పులు అంశంపై విశ్రాంత ఆచార్యులు కోయ కోటేశ్వరరావు, తెలంగాణ పాఠశాల విద్య-సవాళ్లు అనే అంశంపై సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎడమ శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. విశ్వవిద్యాలయాలే స్వయంగా నిధులు సమకూర్చుకుని నడపడం వల్ల వాటిలో కేవలం ధనిక విద్యార్థులు మాత్రమే అభ్యసించగలుగుతారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. అలాగే గ్రేడింగ్ సిస్టం ద్వారా డిగ్రీని నాలుగేళ్లు చదువాల్సిన అవసరం ఉండదదని, దీని వల్ల డిగ్రీ చదివే వారి సంఖ్య తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌సిఈఆర్‌టి పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతం, పిరియాడిక్ టేబుల్, జెనటిక్స్ వంటి బేసిక్ సైన్స్ పాఠాలు తీసివేయడం, చరిత్రలో మధ్య యుగాల నాటి ముస్లిం చరిత్రను పూర్తిగా తొలగించడం, అశాస్త్రీయమైన అంశాలను, రుజువు కాని అంశాలను చేర్చడం వంటి మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇప్పటికీ దేశంలో 34 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం లేదని అన్నారు. వాళ్లను అక్షరాస్యులుగా చేయాలంటే 1990లో ప్రజల భాగస్వామ్యంతో అక్షరాస్యతా ఉద్యమాన్ని నడిపినట్లుగా ఇప్పుడూ నిర్వహించాలన్నారు. ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ పిల్లల మనోవికోసాన్ని పెంచేలా ఉండాలే తప్ప చదువు అనే అంశాన్ని ఆ స్థాయిలో ఉంచువద్దని సూచించారు. ఇంటర్ స్థాయిలో పోటీ తత్వం వల్ల స్పర్ధలు పెరిగి ఒకరినొకరిపై ద్వేష భావం పెరిగే అవకాశాలుంటాయని, ప్రేమతత్వం లేకుండా పోతుందని అన్నారు. **విద్యాసదస్సు ప్రతిపాదనలు :** విద్యాసదస్సులో ప్రతిపాదనలు చేశారు. బాల్య దశ నుండి ఉన్నత విద్య వరకు అందరికీ ఉచిత-నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలి. విద్యలో ప్రవేయివేటీకరణ-వ్యాపారీకరణ నిలిపివేయాలి. జిడిపిలో కనీసం 6 శాతం నిధులు కేటాయించాలి. కేంద్రీకరణను ప్రోత్సహించే ఎన్ఈపి-2020 రద్దుచేసి రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలి. ఎన్‌సిఈఆర్‌టి పాఠ్య పుస్తకాలను స్వతంత్ర్యంగా ఉన్న విద్యావేత్తల ద్వారా తిరిగి రాయించాలి. ఉపాధ్యాయుల నియామకాలను పెంచడం, ఉపాధ్యాయులపై పడుతున్న అదనపు భారం తగ్గించాలి. సమాజ ఆధారిత అక్షరాస్యతా కార్యక్రమాలను చేపట్టాలి. ఉన్నత విద్య-పరిశోధనల నిధుల నియంత్రణ వ్యవస్థ మార్చి రాష్ట్రాలకు ఎక్కువ పాత్ర ఇవ్వడం, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక సమాఖ్య సూత్రాలపై ఆధారపడిన ప్రజానుకూల విద్యావిధానం ప్రవేశపెట్టాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సదస్సు ప్రతిపాదించింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా సమన్వయ కర్తగా వ్యవహించిన సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు శివన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎల్‌వి రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణశ్రీ, జెవివి గౌరవ అధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

**ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**







**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి, కార్మికులపై పనిభారాలు పెంచి, ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల ను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు, కేంద్ర,రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ.. సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని, 2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ, 2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించి, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు,వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మెలోకి నెట్టి వేయబడ్డామన్నారు. వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని, సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని, విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు.ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, స్టాఫ్



అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా తిరుపతి సిటీ చాంబర్ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం

**తిరుపతి ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తిరుపతిలోని టి.టి.డి మహతి ఆడిటోరియం వేదికగా తిరుపతి సిటీ ఛాంబర్ 29వ వార్షికోత్సవం మరియు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. 1997లో ఒక చిన్న సంస్థగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ తిరుపతి సిటీ ఛాంబర్, నేడు తన 1250వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఒక అరుదైన మైలురాయిని చేరుకోవడం విశేషం. ఎటువంటి ప్రభుత్వ లేదా బాహ్య ఆర్థిక సహాయం లేకుండా, కేవలం సభ్యుల అంకితభావంతో మూడున్నర లక్షల మందికి పైగా లబ్ధి చేకూర్చిన ఈ సంస్థ ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకమని సభలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ముఖ్యంగా వ్యవస్థాపక అధ్యక్షులు అయూబ్ ఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి వై. షణ్ముగం యాదవ్ నాయకత్వాన్ని ప్రముఖులు అభినందిస్తూ భారత రాష్ట్రపతి నుండి పారిశుధ్య కార్మికుల వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపై గౌరవించే ఉన్నతమైన సంస్కృతిని వీరు నెలకొల్పారని ప్రశంసించారు. అయూబ్ ఖాన్ నిరంతర శ్రమ, షణ్ముగం యాదవ్ దూరదృష్టి వల్లే 29 ఏళ్ల పాటు సేవా కార్యక్రమాలు అవ్యహతంగా సాగాయని వారు పేర్కొన్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ





సమాజంలో నిజమైన సేవకులను గుర్తించి సత్కరించడం ద్వారా ఈ ఉగాది పండుగకు సిటీ ఛాంబర్ నిండుదనాన్ని తీసుకువచ్చిందని పేర్కొనగా, మాజీ ఎమ్మెల్యేలు ఎ. మోహన్ మరియు గాంధీ ఈ సంస్థ తిరుపతి నగరానికే గర్వకారణమని కొనియాడారు. మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ కూడా ఛాంబర్ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ దళవాయి చలపతి రావుతో పాటు, 70 ఎకరాల అరణ్యాన్ని సృష్టించిన పర్యావరణ పరిరక్షకుడు దుసర్ల సత్య నారాయణ, తోలుబొమ్మలాటలో జాతీయ అవార్డు గ్రహీత ఎస్. చిదంబరరావులను సభ ఘనంగా సత్కరించింది. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను డాక్టర్ పి. రవిరాజు, కె.ఎస్. నంజుండప్ప, కె. గిరిధర కుమార్ అందుకున్నారు. అలాగే 2026 ఏడాదికి గానూ ఉగాది పురస్కార గ్రహీతలుగా వీర్ల శ్రీరామ్ యాదవ్, జి. భూమినాథన్, డాక్టర్ చందన స్రవంతి పారి, రజిని, వి. రమేష్ బాబు, లయన్ వడ్డాది నాగిని, మరియు సాయి లక్ష్మిలు గౌరవించబడ్డారు. ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ ప్రొఫెసర్ స్టాన్లీ, డాక్టర్ పి.ఎస్. కరుణానిధి, డాక్టర్ సి. స్వరాజ్య లక్ష్మి, మరియు డైరెక్టర్లు డాక్టర్ పి. గోపాల్, డాక్టర్ అలీషా పర్వీన్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించగా, దిక్కి డ్యాన్స్ అకాడమీ వారి సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి.

# మారుతి హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



**పులివెందుల అర్బన్ ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కాలేజీ రోడ్డులో ఉన్న మారుతి హాస్పిటల్‌లో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో హాస్పిటల్ సిబ్బందికి ప్రమాదాల నివారణపై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో బ్యాటరీలు,ఇన్వర్టర్లు,ఏసీలు మరియు ఐసీయూ విభాగాల్లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు భయాందోళన (పానిక్ ) చెందకుండా సురక్షితంగా బయటపడటం ఎలాగో ప్రయోగాత్మకగా వివరించారు.అత్యవసర సమయంలో హాస్పిటల్‌లోని ఫైర్ ఎస్టింగిషర్లను ఏ విధంగా ఆపరేట్ చేయాలో అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ అగ్నిమాపక పరికరాల వాడకంపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి,హాస్పిటల్ సిబ్బంది మరియు అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.షార్ట్ సర్క్యూట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిప్రమాదం జరిగినప్పుడు నిశ్చలంగా ఉండి ఎగ్జిట్ మార్గాల ద్వారా బయటకు వెళ్లాలని,అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు.

# రియల్ సంస్థ పిలుపు..అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలకు నో

**కాణిపాకం ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ (రియల్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కాణిపాకంలో విజిలెన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. అక్షయ తృతీయను పురస్కరించుకుని బాల్య వివాహాలను అరికట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నివారణ అధికారులు (సి.ఎం.పీ.ఓలు), ఆశా వర్కర్లు పాల్గొని జిల్లా వ్యాప్తంగా ఈ అనాచారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. రియల్ సంస్థ జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు, మత పెద్దలతో సమన్వయం చేసుకుని గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా వేలాది మందితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.రియల్ సంస్థ డైరెక్టర్ ఎస్. రామారావు మాట్లాడుతూ బాల్య వివాహం శిక్షార్హ నేరమని స్పష్టం చేశారు. అక్షయ తృతీయ వంటి పవిత్ర సందర్భాలను ముసుగుగా చేసుకుని జరిగే వివాహాలను సహించబోమని హెచ్చరించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం2006 ప్రకారం నేరస్తులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.అధికారుల ప్రకారం అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ప్రజల్లో చైతన్యం పెరిగి బాల్య వివాహాల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల నమోదవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం అందిస్తూ అధికారులకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. 2030 నాటికి చిత్తూరు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అలాగే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ 250కి పైగా భాగస్వాములతో కలిసి దేశవ్యాప్తంగా 450కి పైగా జిల్లాల్లో ప్రచారం నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఐదు లక్షలకు పైగా బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.కార్యక్రమంలో బాల్య వివాహాల నిరోధంపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రియల్ సంస్థ కోఆర్డినేటర్ అనిషా, ఐసిడిఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




# లాసెట్ అభ్యర్థులకు మార్గదర్శకం



● కడపలో మోడల్ పరీక్ష ఘన విజయం

● న్యాయవిద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసిన పరీక్షా వాతావరణం ● కడపలో లాసెట్ మోడల్ పరీక్ష ఘన విజయగాథ

**కడప ఏప్రిల్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** న్యాయవిద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా కడప నగరంలోని బసవ రామ తారకం లా కాలేజీలో ఆదివారం నిర్వహించిన లాసెట్ ప్రవేశ మోడల్ పరీక్ష అత్యంత విజయవంతంగా ముగిసింది. రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి షైక్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఈ పరీక్షను క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమానికి ఎస్‌బీఆర్‌టీఎం లా కాలేజ్ ప్రిన్సిపాల్ జహీరుద్దీన్, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రాఘవ రెడ్డి, ప్రముఖ న్యాయవాది కె. రామకొండయ్య, మంసూర్ లా అకాడమీ స్థాపకుడు మంసూర్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి మరింత ప్రతిష్టను తీసుకొచ్చారు. అతిథులు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి పరీక్షను ప్రారంభించగా, విద్యార్థుల్లో ఉత్సాహం మరియు పోటీ భావం స్పష్టంగా కనిపించింది.ఈ మోడల్ పరీక్షలో విశేష సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పరీక్ష నిర్వహణలో నిర్వాహకులు చూపిన కట్టుదిట్టమైన ఏర్పాట్లు, ప్రశాంత వాతావరణం విద్యార్థులకు మరింత ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. నిజమైన ప్రవేశ పరీక్ష వాతావరణాన్ని అనుభవించేలా చేసిన ఈ ప్రయత్నం విద్యార్థుల నుండి ప్రశంసలు అందుకుంది.ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు లాసెట్ విధానం, ప్రశ్నల స్వభావం, సమయ నిర్వహణపై స్పష్టమైన అవగాహన పెరిగిందని అతిథులు అభిప్రాయపడ్డారు. ఇది వారి భవిష్యత్తు లక్ష్యాలకు బలమైన పునాది వేస్తుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తూ, పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మార్గదర్శక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, న్యాయవిద్యార్థుల అభివృద్ధికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశురామ్' మోషన్ పోస్టర్ రిలీజ్

భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశురామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది.కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా




పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక 3డి యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం కానుంది.

# వాలీబాల్ నేపథ్యంలో టాలీవుడ్ తొలి స్పోర్ట్స్ డ్రామా.. 'వాలీ' మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన క్రిష్

ప్రముఖ దర్శకుడు క్రిష్ జగర్లమూడి చేతుల మీదుగా విడుదలైన 'వాలీ' చిత్ర మోషన్ పోస్టర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారి ంది. టాలీవుడ్ తెరపై వాలీబాల్ క్రీడ నేపథ్య ంలో వస్తున్న మొట్టమొదటి స్పోర్ట్స్ డ్రా మాగా గుర్తింపు పొందిన ఈ చిత్రం, టైటిల్ అనౌన్స్ మెంట్‌తోనే అందరి దృష్టిని ఆకరి ్షంచింది. ఫైర్‌వాటర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యాన ర్‌పై జి. రోహన్ రెడ్డి నిర్మాణంలో, దిలీప్ కె. మనుకొండ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను క్రిష్ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మోషన్ పోస్టర్ చూస్తుంటే, ఒక గ్రామీణ నేపథ్య ంలో సాగే క్రీడా పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిం చబోతున్నారని స్పష్టమవుతోంది.

ఈ చిత్రం ప్రధానంగా తీరప్రాంత గ్రామీణ వాతావరణంలో సాగుతుంది. ఇద్దరు అన్నద




మ్ముల మధ్య ఉండే అనుబంధం, వారి జీవితాల్లో వాలీబాల్ క్రీడ పోషించే కీలక పాత్ర, మైదానంలో వారు ఎదుర్కొనే సవాళ్లు మరియు వ్యక్తిగత భావోద్వేగాల చుట్టూ కథాంశాన్ని అత్యంత ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమాతో రోనిత్ జీఆర్‌జీ కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అవుతుండగా, నిపుణ్ సత్య మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. వీరిద్దరి నటన ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక అభిగ్న్య వుత్తలూరు కథానాయికగా అలరించనుండగా, రవి వర్మ, కల్పలత, వడ్లమాని శ్రీనివాస్ వంటి అనుభవం ఉన్న నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

సాంకేతికంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందుతోంది. అరుణ్ విజేకే సినిమాటోగ్రఫీ, ఔరానోవా స్టూడియోస్ అందించిన నేపథ్య సంగీతం మోషన్ పోస్టర్‌కు ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చాయి. పవన్ కె. విప్పర్తి మరియు దిలీప్ కె. మనుకొండ సంయు క్తంగా అందించిన కథ, స్క్రీన్‌ప్లే ప్రేక్ష కులను ఉత్కం ఠకు గురిచేసేలా ఉంటాయని సమా చారం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పాడ వంటి అందమైన తీరప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. జి విక్రమ్ రెడ్డి సమర్పణలో వస్తు న్న ఈ ప్రాజెక్టుకు శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు.

# అర్జున్ అంబటి యాక్షన్ థ్రిల్లర్... శ్రీవిష్ణు చేతుల మీదుగా 'పరమపద సోపానం' ట్రైలర్ లాంచ్

అర్జున్ అంబటి హీరోగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'పరమపద సోపానం' ట్రైలర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. పూరీ జగన్నాథ్ శిష్యుడు నాగ శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించే అంశాలతో రూపొందింది. ట్రైలర్ లోని యాక్షన్ సన్నివేశాలు, రొమాంటిక్ ట్రాక్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. దేవ్ జాండ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని స్వయంభూ క్రియేషన్స్ నిర్మించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సిద్ధమైన ఈ సినిమా ఏప్రిల్ 24న థియేటర్లలో సందడి చేయనుంది.టాలీవుడ్ యువ నటుడు అర్జున్ అంబటి కథానాయకుడిగా నటిస్తున్న



సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'పరమపద సోపానం'. వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో, 'కింగ్ ఆఫ్ కంటెంట్' శ్రీవిష్ణు విడుదల చేసి చిత్ర బృందానికి తన మద్దతును ప్రకటించారు.స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ వద్ద శిష్యరికం చేసిన నాగ శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ట్రైలర్ చూస్తుంటే పూరీ స్టైల్‌లోని మాస్ అండ్ క్లాస్ అంశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా హీరో అర్జున్ అంబటిని ప్రెజెంట్ చేసిన తీరు, యాక్షన్ సన్నివేశాలు మరియు రొమాంటిక్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో ఒక బలమైన సామాజిక అంశాన్ని కూడా చర్చించబోతున్నట్లు స్పష్టమవుతోంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమన్నా.. సంప్రదాయ దుస్తుల్లో మిల్కీ బ్యూటీ

ప్రముఖ సినీ నటి తమన్నా భాటియా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆమె, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన తిరుమల పర్యటనకు సంబంధించిన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, తమన్నా తదుపరి చిత్రం 'వ్వాన్' నటించబోతున్నారు. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో కనిపిస్తుండగా, దీపక్ మిశ్రా మరియు అరుణాభ్ కుమార్ ఈ



చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం రక్షా బంధన్ కానుకగా ఈ ఏడాది ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది.


# తెలుగులో ప్యూర్ థ్రిల్లింగ్ హార్రర్ ఫిల్మ్: మైత్రీ- ప్రశాంత్ నీల్ బిగ్ ప్లాన్

టాలీవుడ్ లో భారీ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన పేరుపొందిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ రూట్ మార్చింది. ఓ ప్రయోగానికి తెర తీసింది. ఇప్పుడు హారర్ జానర్‌లోకి ప్రవేశిస్తోంది. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో కలిసి ఓ థ్రిల్లింగ్ హార్రర్ మూవీని నిర్మిస్తోంది. ఈ సినిమా టైటిల్ ను కూడా ఆవిష్కరించిందీ ప్రొడక్షన్ హౌస్. దీనికి సంబంధించిన ఓ పోస్టర్ రిలీజ్ అయింది. ఫస్ట్ లుక్ లోనే ఏదో ఉందనిపించేలా చేసింది.ఈ మూవీ టైటిల్.. 418. ప్రశాంత్ నీల్ సమర్పణలో ఈ సినిమా తెరకెక్కుతోంది. యువ దర్శకుడు కీర్తన్ నాడగౌడ రూపొందిస్తోన్నారు. సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. హార్రర్ జానర్ లో మైత్రీ మూవీ మేకర్స్ అడుగు పెట్టడం, దీనికోసం ప్రశాంత్ నీల్ తో కొలాబరేట్ కావడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయింది.టైటిల్ రిలీజ్ పోస్టర్ లో 418 అనే నంబర్ ప్రధానంగా కనిపిస్తోంది. రక్తపు మరకలతో లాక్ చేసి ఉన్న తలుపుపై ఆ అక్షరాలు ఉం డటం.. సినిమా డెప్త్ ను సూచిస్తోంది. మూసివున్న తలుపుల వెనుక ఉన్న మర్మం, 418 అనే అంకెల అంతరార్థం హాట్ టాపిక్ అయింది. డార్క్ సీక్రెట్స్, లోన్లీ నెస్.. ఇలా అన్నీ ఈ పోస్టర్ లో కలబోశాయి. ఎటువంటి కామెడీ లేకుండా ప్యూర్ హార్రర్ జానర్ లో తెరకెక్కుతోందనడానికి ఇవే ఉదాహరణలు."హారర్ సినిమాల్లో నవ్వడం ఇక చాలు.. ఇప్పుడు భయపడాల్సిన సమయం వచ్చింది.." అనే ట్యాగ్‌లైన్ కూడా పెట్టాడంటే దర్శకుడు కీర్తన్




నాడగౌడ గట్స్ హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. పకడ్బందీ స్క్రీన్ ప్లేతో బౌండ్ స్క్రిప్ట్ రెడీ చేశాడాయన. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న హారర్-కామెడీ జానర్ కు ఓ సవాల్. ఈ సినిమాకు వెంకీ జీజీ సంగీతం అందించగా, దినేష్ దివాకర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు. '418'లోని మిగిలిన నటీనటులు, సాంకేతిక ప్రకటించనున్నారు.

# ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా





భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించ బోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామా యణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్క రించ నుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపు దిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల కానుంది.


# పవన్ కళ్యాణ్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన చిరంజీవి.. స్పందించిన అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన క్షేమంగా ఉన్నారని మెగాస్టార్ చిరంజీవి వెల్లడించారు. పవన్ కోలుకోవడానికి వారం రోజులు సమయం పడుతుందని, అభిమానులు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు పవన్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఆయన తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని వారందరూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగిందనే సంగతి తెలిసిందే. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తన తమ్ముడి ఆరోగ్య పరిస్థితిపై మెగాస్టార్ చిరంజీవి తాజాగా అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. "కళ్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నారు. ఆరోగ్యం నిలకడగా ఉంది. బాగా కోలుకుంటున్నారు. వైద్యులు చెప్పిన దాని ప్రకారం, ఆయన తన సాధారణ దినచర్యకు తిరిగి రావడానికి సుమారు ఒక వారం పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, శ్రద్ధకు, ప్రార్థనలకు ధన్యవాదాలు. మనమందరం ఆయనను మన ఆలోచనలలో ఉంచుకుని, ఆయనకు మనోధైర్యం, ఓదార్పు లభించాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిద్దాం" అని చిరంజీవి పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా కూడా ఇన్స్టాగ్రామ్ వేదికగా హెల్త్ అప్డేట్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పోస్టుని ఇన్స్టా స్టోరీలో పెడుతూ.. "ఆయన కోలుకుంటున్నాడు. అంతా బాగానే ఉంది. థ్యాంక్యూ" అని పోస్ట్ చేశారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, సాయి దుర్గ తేజ్ తదితరులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు."ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. నూతనోత్సాహంతో, సంపూర్ణ ఆరోగ్యంతో మీరు త్వరలోనే తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను" అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. "ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలు కోవాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు త్వరలోనే పూర్తి శక్తితో తిరిగి రావాలని కోరుకుం టున్నాను" అని అల్లు అర్జున్ పోస్ట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. గతంలో కంటే మరింత దృఢంగా, మీరు తిరిగి విధుల్లోకి రావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని రామ్ చరణ్ పేర్కొన్నారు. "నా ప్రియమైన చిన్న మామయ్య పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి. ప్రజల ప్రేమ, ప్రార్థనలతో పాటు.. మీరు త్వరగా కోలుకోవాలని కోరుతూ నా ప్రగాఢమైన ప్రేమను మీకు పంపుతున్నాను. శస్త్రచికిత్స చాలా విజయవంతంగా జరిగింది. మీరు మళ్ళీ అతి త్వరలోనే ప్రజలకు సేవ చేయడం చూడాలని నేను ఆశిస్తున్నాను. మీ అమూల్యమైన ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉం డండి" అని సాయి దుర్గ తేజ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# మీరు మారిపోయారు సార్.. 'వారణాసి' టీమ్‌కి సమ్మర్ హాలిడేస్ ఇచ్చిన జక్కన్న





సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్‌కు చిన్న విరామం లభించింది. ఇప్పటికే 80 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు మే నెల మొత్తం సమ్మర్ బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించారు. ఎండల తీవ్రత దృష్ట్యా నటీనటులు, సాంకేతిక నిపుణుల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన జక్కన్న, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా సెట్‌లో చాలా కఠినంగా ఉండే రాజమౌళి, ఇలా టీమ్ కోసం షూటింగ్‌కు విరా మం ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది.టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాదు యావత్ సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఏదైనా ఉందంటే అది సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న 'వారణాసి'. ఈ సినిమా గురించి వినిపిస్తున్న ప్రతి చిన్న వార్త కూడా సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ విషయంలో రాజమౌళి తీసుకున్న ఒక కీలక నిర్ణయం ఫిల్మ్ నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సుమారు ?1,400 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవ నుంది. ఇది ఒక 'గ్లోబ్‌ట్రోటింగ్ యాక్షన్ అడ్వెంచర్'. ఈ సినిమా కథ కాలమానాలకు అతీతంగా, సామాన్య శకం 512 నుండి భవిష్యత్తులోని 2027 వరకు సాగే సోషియో-ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్‌తో కూడి ఉంటుంది. రామాయణంలోని హనుమంతుడి లక్షణాల స్ఫూర్తితో మహేష్ బాబు పాత్ర 'రుద్ర'ను రాజమౌళి డిజైన్ చేశారు.మహేష్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే శక్తివంతమైన విలన్ పాత్రలో కనిపిస్తారు. ప్రకాష్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాను ప్రత్యేకంగా 1.43:1 ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ ఘనత సాధించిన మొదటి నాన్-ఇంగ్లీష్ చిత్రం ఇదే.ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్‌లో మహేష్ బాబుపై కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిన్ ఆధ్వర్యంలో ఒక అదిరిపోయే సాంగ్ షూట్ జరుగుతోంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తయిందని సమా చారం. అయితే ఈ పాట పూర్తి కాగానే మే నెల మొత్తం షూటింగ్‌కు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించుకున్నారట.